నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# మహబూబాబాద్
గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023
MAHABUBABAD
పేజీలు PAGES : 12

## 10 హెచ్‌పీ మోటర్లు వాని అయ్య కొనిస్తడా?

డోర్నకల్ : కాంగ్రెసోళ్లు ఎవుసానికి మూడు గంటల కరెంటు చాలు.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్నరు. మరి 10 హెచ్‌పీ మోటర్లు వాని అయ్య కొనిస్తడా. వాళ్లకు ఎద్దు ఎరుకనా?, ఎవుసం ఎరుకనా ?, ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కు 10 హెచ్‌పీ మోటర్లు ఎన్ని నడుస్తాయో రేవంత్‌రెడ్డికి తెలుసా? మీ పాలనలో రైతుల బతుకులు ఆగమైనయి. వ్యవసాయాన్ని వదిలి కూలీ పనుల కోసం వలస వెళ్లినం. తెలంగాణ వచ్చినంక, సీఎం కేసీఆర్ ఒక్కొక్క రంగాన్ని బాగు చేస్తున్నడు. మూడోసారి ఆయనే రావాలి.

– కొడవళ్ల ప్రేమ్ కుమార్, మోటర్ మెకానిక్, గొల్లచర్ల





# పాత రోజులు వద్దేవద్దు

మూడు గంటల కరెంటుతో మూడు మడులు కూడా పారవు

ఇప్పుడే మంచిగ నడుస్తాంది

### 10హెచ్‌పీ మోటర్లు పెడితే నీళ్లు ఆగుతయా?

అంత ధరపెట్టి ఎవరు కొనాలె?

కాంగ్రెస్సోళ్లు సోయుండే మాట్లాడుతున్నరా?

ధరణి తీసేస్తే మళ్ల గోసనే.. దళారుల వ్యవస్థ వస్తే ఆగమైతం

తెగేసి చెబుతున్న కర్షకలోకం

- మధ్య పేజీలో

'నాడు వచ్చీరాని కరెంటుతోని అరిగోస పడ్డం.. ఇప్పుడు 24గంటల కరెంటు తోటి రంది లేకుంట ఎవుసం చేస్తున్నం.. రాత్రి పూట పొలాలకాడికి పోయే బాధ తప్పింది. కాంగ్రెస్సోళ్లకు ఎవుసం తెలిసి మాట్లాడుతున్నరో.. తెల్వక మాట్లాడుతున్నరో.. మూడు గంటల కరెంటు తోని పొలాలకు నీళ్లెట్ల పారిస్తరో వాళ్లకే తెల్వాలె.. ఇప్పుడు వేలు, లక్షలల్లున్న మోటర్లను తీసేసి వేలకు వేలు పెట్టి 10హెచ్‌పీ మోటర్లు కొనాల్నా? ఏన్నుంచి తేవాలె పైసలు? అంత పెద్ద మోటరు పెట్టి నీళ్లు గుంజుతె భూమిల ఊట ఉంటదా? సోయుండే మాట్లాడుతున్నరా వాళ్లు.. ధరణి తీసేస్తరట. ఎందుకు మళ్ల పాత దళారుల వ్యవస్థ తెచ్చి లొల్లులు కొట్లాటలకా?' అంటూ కర్షక లోకం మండిపడుతున్నది. పాత రోజులను మళ్లీ తాము కోరుకోవడం లేదని, ఇప్పుడు ప్రశాంతంగ బతుకుతున్న తమ జీవితాల్లో నిప్పులు పోయొద్దని తెగేసి చెబుతున్నది.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 22



తొర్రూరులో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# గిరిజనుల సంక్షేమమే ధ్యేయం

- తండాలను జీపీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- కాంగ్రెస్ నేతల మాయమాటలను నమ్మొద్దు
- నా గెలుపులో మీదే కీలక పాత్ర
- గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి
- దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- మంత్రి సత్యవతిరాథోడ్

12

# కాంగ్రెసోళ్లు రైతు ద్రోహులు

- కరెంటు ఇవ్వకుండా అరిగోస పెట్టిండ్లు..
- ఓట్లడిగే హక్కు ఆ పార్టీ నాయకులకు లేదు..
- రైతులకు 24గంటల కరెంటిచ్చిన ఘతన బీఆర్‌ఎస్‌దే..
- మీ ఆడబిడ్డ హరిప్రియను ఆశీర్వదించండి
- పార్టీకి ద్రోహం చేసిన తుమ్మల, పొంగులేటి, కనకయ్యకు బుద్ధి చెప్పండి
- బయ్యారంలో మంత్రి సత్యవతిరాథోడ్

3



బయ్యారంలో మాట్లాడుతున మంత్రి సత్యవతి, చిత్రంలో ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ

# వాన నీటిని ఒడిసిపట్టి..

### సీఎం కేసీఆర్ సహకారంతో వాగులపై 28 చెక్‌డ్యాముల నిర్మాణం

- పాలకుర్తి నియోజకవర్గంలో 35 వేల ఎకరాలకు సాగునీరు
- పరిసర ప్రాంతాల్లో పెరిగిన భూగర్భ జలాలు.. మంత్రి ఎర్రబెల్లి కృషితో ఏటా రెండు పంటలు
- 'చెక్‌డ్యాముల రావు'గా దయాకర్‌రావుకు సీఎం కేసీఆర్ గుర్తింపు

- వివరాలు 2లో



డోర్నకల్: చిలుకోయలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# బీఆర్‌ఎస్‌తోనే పల్లెల్లో ప్రగతి

- కోట్లాది నిధులతో గ్రామాల అభివృద్ధి
- 3 గంటల కరెంట చాలంటున్న కాంగ్రెస్‌ను తరిమికొట్టండి
- నాన్‌లోకల్ అభ్యర్థికి డోర్నకల్‌లో స్థానం లేదు
- అభివృద్ధిని చూసి ఆదరించండి..
- బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

12

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- కాంగ్రెస్ వస్తే కష్టాలను కొనితెచ్చుకునుడే..
- మాయమాటలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు
- సంక్షేమ పథకాలపై తండాల్లో చర్చ జరగాలి
- బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

12



మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్